వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 02 మార్చి 2023

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

పెండ్లిమర్రి, మార్చి 1, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం మమ్ము సిద్దుపల్లె గ్రామ పొలాల్లో బుధవారం విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు మమ్ముసిద్దుపల్లెకు చెందిన రాజగోపాల్‌రెడ్డి(60) తన పొలంలో మోటారు పైపులు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని పెండ్లిమర్రి ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి కేసునమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు.

చెరువులోపడి విద్యార్థి మృతి

పీలేరు, మార్చి 1 ప్రభాతవార్త:

పీలేరులో ఓ విద్యార్థి చెరువులోపడి మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. స్థానిక ఏంజేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో త్రిబుల్ఈ డిప్లమా మొదటి సంవత్సరం చదువుతున్న టి.రఘునాథ్(16) గుర్రంవారిచెరువులో నీట మునిగి మృతిచెందాడు. ఆరోగ్యం సరిలేదని కొంతమంది విద్యార్థులు కళాశాలకు సెలువుపెట్టి ఓ ప్రైవేటు వసతిగృహంలో ఉంటూ వారందరూ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుండేవారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్సలు పొందిన తరువాత సమీపంలోని గుర్రంవారిచెరువుకు వెళ్ళారు. వెళ్ళిన విద్యార్థుల్లో కొందరికి ఈతరాకపోగా ఈత వచ్చిన విద్యార్థి రఘునాథ్ చెరువులో సరాదాగా ఆడుకొంటూ మరింత లోతుగా వెళ్ళడానికి డైకొట్టాడు. దీంతో ఈ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై సమాచారం పోలీసులకు అందడంతో పీలేరు అర్బన్‌సిఐ మోహన్‌రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది వచ్చి మృతదేహం వెలికితీశారు. పోలీసులు విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి శవ పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునిది సత్యసాయిజిల్లా ముదిగుబ్బగా స్నేహితులు చెబుతున్నారు. సిఐ ఆదేశాల మేరకు ఏఎస్ఐ హిమసుందర్ సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బయనపల్లె సత్రం ఆక్రమణ..!

రూ.2 కోట్లు విలువైన సత్రం బావిపై కన్ను

దాతలు ఇచ్చిన స్థలాన్ని వదలని వైనం - కబ్జాకు పాల్పడ్డ మాజీ సర్పంచ్

రూములు నిర్మించి అద్దెలు, విక్రయాలు - పట్టించుకోని అధికారులు

సత్రాన్ని ఆక్రమించి ముందు భాగంలో నిర్మించిన రూములు.

బద్వేలు, మార్చి 01 ప్రభాతవార్త :

పూర్వం దాతలు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని విలువైన తమ సొంత స్థలాలను ఇస్తూ వాటిలో బడులు, గుడులు, సత్రాలు నిర్మించేవారు. అప్పట్లో వీటి వల్ల ఎంతో ప్రయోజనం ఉండడంతో పాటు ప్రజల అవసరాలు ఎన్నో తీర్చేవి. కాలక్రమేనా వాటి పై కన్నేసి ఆక్రమణలకు పాల్పడడమే గాక ఆన్‌లైన్‌లో చేర్పులు మార్పులు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. వాటిలో బయనపల్లె సత్రం ఒకటి ... బయనపల్లె గ్రామం ఇమడాపురం పొలం సర్వే నెంబర్ 146/ఎ లో 30 సెంట్లల్లో అప్పటి ఆ గ్రామ శెట్టిగారు సత్రం, బావి నిర్మించారు. అలా ప్రజా అవసరాలకు ఉపయోగపడ్డ బావి, సత్రం పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. ఒక మాజీ సర్పంచ్ పూర్తిగా బావిని పూడ్చివేసి పక్కనే ఉన్న సత్రాన్ని ఆక్రమించి ముందు భాగంలో రూములు నిర్మించారు. ఆ రూములను అద్దెకు ఇచ్చి అద్దె వసూలు చేసుకుంటున్నారు. నేడు వాటి విలువ 2 కోట్ల రూపాయలు పైగా ఉంటుందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా 30 సెంట్ల భూమిని తన చేతివాటంతో అధికారులు అనుకూలంగా ఉన్నపుడు 14 సెంట్లుగా మార్చారు. కానీ సత్రం ఇచ్చిన దాతల వద్ద 30 సెంట్లు స్థలంకు సంబంధించిన పత్రాలు ఉన్నట్లు సమాచారం. దీనికి తోడు ఆ సత్రాన్ని విక్రయించినట్లు కూడా వ్రాయించుకున్నట్లు సమాచారం. దాతలు ఇచ్చిన స్థలాలు నేడు అమ్మడానికి, కొనడానికి ఎవరికీ హక్కు లేదని తెలిసి కూడా ఇష్టారాజ్యంగా ఆ నేత ఆక్రమించారంటే ఎవరి అండదండలతో ఆక్రమించారని గ్రామ పెద్దలు అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ మధ్య కాలంలో భూ కబ్జాలు ఎక్కువైన నేపథ్యంలో ఇష్టానుసారంగా గుడులు, బడులు, సత్రాలు ఉన్న స్థలాలు కూడా ఇష్టారాజ్యంగా కబ్జాలు చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. భవిష్యత్తులో వీటి విలువ కోట్లల్లో పలుకుతుందని సత్రాన్ని వెనుక భాగం నుండి ముందు వైపున రూములు నిర్మించి అద్దెలు, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. అధికారులు ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు ఉన్న స్థలాలన్నీ మరియు దాతలు ఇచ్చిన స్థలాలను కూడా వదలకుండా కబ్జాదారులు ఆక్రమించేందుకు సిద్ధమవుతారని పలువురు విమర్శిస్తున్నారు. ఇంత కబ్జా జరిగినా కూడా రెవిన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించారే గానీ ఇంత వరకూ చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న సత్రాల స్థలాల విలువ ఈ రోజు ఏ స్థాయికి పెరిగిందో చూసి కబ్జాలకు పాల్పడేందుకు పూనుకుంటున్నారు. ఇలా కబ్జాలు చేసుకుంటూ పోతుంటే ఒక్క స్థలం కూడా ప్రజా అవసరాలకు ఉండదని పలువురు మండి పడుతున్నారు. ప్రధానంగా దాతలు ఇచ్చిన స్థలాలు వారి తరాలు అమ్ముకోవాలనే ఉద్దేశ్యంతో వారి పేరు చిరస్థాయిగా ఉండిపోవాలని ఇస్తే వాటిని కూడా కబ్జాదారులు వదలకుండా ఆ నేత ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించాలి

-ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయండి

-ఓటరు స్లిప్పులు పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి

-వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులకు ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

రాయచోటి.మార్చి01 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించాలని అధికారులను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. బుదవారం విజయవాడ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి కలెక్టర్‌లు, జిల్లా ఎస్పీలు, జాయింట్ కలెక్టర్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ స్లిప్పులు పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మెటీరియల్ లోకల్‌గా కొనుగోలు చేసుకుని పోలింగ్ సామాగ్రిని సిద్దం చేసుకోవాలన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ అందించాలని తెలిపారు. భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బందికి కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ జరుగుతోందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. మార్చి 8వ తేదీ మైక్రోఅబ్జర్వర్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా ఎస్పీ హర్షవర్దన్‌రాజు మాట్లాడుతూ. ఎన్నికలకు సంబందించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు అన్ని చెక్ పోస్ట్‌ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచుతున్నామన్నారు.

మండలి ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిలల్లాల ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప, మార్చి 1 ప్రభాతవార్త :

శాసనమండలి ఎన్నికలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలను చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలియజేశారు. శాసన మండలి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై.. అమరావతి నుండి బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా.. ఆయా జిల్లాల కలెక్టర్లు, జేసీలు, డిఆర్ఓ లతో.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఏఎస్పీ తుషార్ డూడీ, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. విసి ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారితో మాట్లాడుతూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను విజవంతం చేసేందుకు ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం సంసిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న అధికారులను ఏర్పాటు చేసుకుని.. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులను చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పీవోలు, ఏపీవోలకు, మైక్రో అబ్జర్వర్స్ కు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం ప్రారంభించామని 6వ తేదీ లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 131 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని.. ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సంబంధించి 191 పీవోలు, 191 ఏపీవోలు, 393 ఓపీవోలను నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ మెటీరియల్ కొనుగోలు ప్రక్రియ కూడా జరుగుతోందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్‌ను సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 37 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కూడా గుర్తించి అదనపు భద్రతా సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. వెబ్ కాస్టింగ్ కోసం ఇంజనీరింగ్ విద్యార్థులను తీసుకోవడం జరుగుతోందన్నారు. 1517 మంది పోలీసు బందోబస్తును సిద్ధం చేసుకున్నామని, 82% పైగా ఆధార్ కలెక్షన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను కూడా సేకరిస్తున్నామని, స్ట్రాంగ్ రూమ్ భవనాలను కూడా గుర్తించి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి జిల్లా కలెక్టర్ వివరించారు. అంతకు ముందు.. విసి ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికలు జరిగే జిల్లాల్లో ఇప్పటికే ప్రకటించిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్టు ఆధారంగా పోలింగ్ ముందు రోజే చేరుకొని ఏర్పాట్ల సరిచుసుకోవాలని తెలిపారు, పోలింగ్ రోజు పోలిస్ బద్రత, ప్రిసైడింగ్ అధికారి డైరీ నిర్వహణ, ప్రశాంత పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుతో ఓటు హక్కు వినియోగం, సూక్ష్మ పరిశీలకుల నివేదిక, వెబ్ కాస్టింగ్ / వీడియో నిర్వహణ, పరిసరాల్లో ఎలక్షన్ కోడ్ అమలు, పోలింగ్ ముగింపు తర్వాత బ్యాలెట్ బాక్సుల భద్రత, ఓట్ల లెక్కింపు వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు. ఎన్నికలు జరిగే ఆయా జిల్లాల పరిస్థితులను బట్టి ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా ఎన్నికలు జరిగేందుకు ఇప్పటినుంచి చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో ఎన్నికల నిర్వహణ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

-ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు- ఎస్పీ హర్షవర్దన్‌రాజు

రాయచోటి.మార్చి01 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్దన్‌రాజు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రోడ్డు ప్రమాదాలు, జూదం, సారా, మద్యం, నిషేదిత గుట్కా, గంజాయి, ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు మరియు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కఠిన చర్యలు చేపట్టారు. ఎన్నికలు సజావుగా జరగాలనే ఉద్దేశ్యంతో ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 830 మందిని తహశీల్దార్ ఎదుట బౌండవర్ చేశారు. సుమారు 730 లైసెన్స్ తుపాకులను స్వాదీనం చేసుకున్నారు. 23 లక్షల రూపాయల విలువైన 109 మొబైల్స్ ఫోన్‌ల రికవరీ చేసి పిర్యాదుదారులకు అందజేశారు. ఎర్ర చందనం అక్రమ రవాణాల చేయు గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాల్లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సంచరిస్తూ అట్టి 24 గ్రామాలలో నివసిస్తున్న ఇద్దరు ఎర్ర చందన స్మగ్లర్లు 75 మంది కూలీలను చెక్ చేసి వారి జీవన విధానాలు మరియు ప్రస్తుతం వారు చేయు పనుల గురించి ఆరాతీసి మరలా ఎర్ర చందనం అక్రమ రవాణా చేయకుండా సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టుటకు చేసిన చర్యలలో భాగంగా 3 కేసులు నమోదు చేసి 14 ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 979000 రూపాయలు విలువ చేసే 14 ఎర్ర చందన దుంగలను మరియు ఒక వాహనంను స్వాదీనం చేసుకున్నారు. హెల్మెట్, సీటు బెల్ట్‌లు ధరించకుండా వాహనాలు నడిపిన వారిపైనా వాహనాలును అతి వేంగంగా నడిపిన వారిపైన, ఎంవిఐ నిబందనలును అతిక్రమించిన వారిపై 12576 కేసులను నమోదు చేసి 2190108 రూపాయలు చలానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నందు 74 కేసలు నమోదు చేయబడ్డాయి. ఆయా ప్రాంతాల్లో దిశా మొబైల్ వాహనాలతో గస్తీ ముమ్మరం చేశారు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహన తనిఖీలు చేపట్టి, వాహన డ్రైవర్‌లకు నిద్ర మత్తు వదిలించేందుకు వివిధ పిఎస్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 140 పైగా ప్రదేశాలలో స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు రహదారి భద్రతా నిబందనలు పట్ల అవగాహన కల్పించారు.

నీరుకారుతున్న ఉపాధి హామీ ఆశయం

- లక్షలాది రూపాయలు ఏటి పాలు

- అధికారుల అలసత్వం, పర్యవేక్షణా లోపం జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు

- ఉపాధి హామీ పథకాన్ని రైతుల పనులకు అనుసంధానం చేయాలంటున్న రైతన్నలు

ఏటిలో ఉపాధి హామీ పనులు చేయించిన అధికారులు

ఓబులవారిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం ఆశయం నీరు కారుతోంది. ప్రతి పేద వాడికి ఉపాధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెడితే కొంత మంది ఉపాధి హామీ అధికారుల అలసత్వం, ఉదాశీనత పర్యవేక్షణా లోపంతో పథకానికి తూట్లు పడుతున్నాయి. అదే విధంగా నిరుపయోగంగా ఉన్న చోట ప్రజలకు ఉపయోగం లేని చోట ఉపాధి హామీ పనులు చేపట్టి లక్షలాది రూపాయలు ఏటి పాలు అవుతోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ కూలీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి పునరాలోచించి రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులు చేపట్టి అలాగే వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని జోడించి అనుసంధానం చేస్తే కొంత రైతు వ్యయ ప్రయాసలకు అనుసరించి ఖర్చు చేస్తే కొంత మొత్తం ఉపాధి హామీ ద్వారా కూలీలకు కొంత ద్రవ్యాన్ని ఖర్చు చేసి ఉపాధి హామీ కూలీలకు రోజుకింత కూలీ చొప్పున ప్రభుత్వం ఖర్చు చేసి రైతును ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి ఒక నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉపయోగకరంగా ఉండే చోట ఉపాధి హామీ పనులను చేపడితే తప్ప లేకపోతే ఉపాధి హామీ పథకం ఆశయం నీరుకారగక తప్పదని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే కొట్టుకుపోయే ప్రాంతాల్లో నట్టనడి ఏటిలో ఉపాధి హామీ పనులు చేపట్టడం వల్ల ఎవరికి ఏమాత్రం ఉపయోగం మరియు ప్రయోజనాలు ఉండవని తెలిసినా నిర్దేశిత ఉపయోగకర నిర్ణయాలు తీసుకోకుండా నిరుపయోగంగా ఉన్న చోట ఉపాధి హామీ పనుల ద్వారా కాల్వలో గట్లు చేపడుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరికొంత మంది వారికి ఏమీ పని లేక ఇలాంటి చోట పనులు చేపడుతున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉపాధి హామీ అధికారులు పునరాలోచించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే చోట ఉపాధి హామీ పనులు చేపట్టాలని, రైతులకు సంబంధించిన పనులకు ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని వారికి ఉపయోగపడేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారులు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

సుంకరానిచెరువు నిర్మాణ పనులు పరిశీలనలో

మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమూర్తి

సంబేపల్లి.మార్చి01 ప్రభాతవార్త

రైతులు, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించుకునేందుకు ఐసిఐసిఐ ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమని అన్నమయ్య జిల్లా మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమూర్తి అన్నారు. సంబేపల్లి మండలం నాగిరెడ్డిగారిపల్లి గ్రామం గోరావాండ్లపల్లిలో సుంకరానిచెరువు నిర్మాణ పనులను బుధవారం ఐసిఐసిఐ ఫౌండేషన్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ శిరీష, అన్నమయ్య జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజేశ్వరిలతో కలసి మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఐదు సంవత్సరాలు క్రితం సుంకరానిచెరువు కట్ట తెగి నీళ్ల నిల్వ ఉండేవి కావని, అందువల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ముందుకు వచ్చి చెరువు కట్ట పటిష్ట పరచడం జరుగుతోందన్నారు. ఐసిఐసిఐ ఫౌండేషన్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ శిరీష, అన్నమయ్య జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజేశ్వరిలు మాట్లాడుతూ నాగిరెడ్డిగారిపల్లి గ్రామం గోరావాండ్లపల్లిను ఐసిఐసిఐ ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకున్నామన్నారు. ఈ ప్రాంతంలోని రైతులను చైతన్య పరిచి తద్వారా పాల దిగుబడి, కూరగాయల విత్తనాలను అందించి పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ కమ్యూనిటి ఫెసిలిటేటర్ ను ప్రియ, మైనర్ ఇరిగేషన్ డీఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ గోవర్దన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

కడప రెవెన్యూ డివిజన్ అధికారి ధర్మచంద్రారెడ్డి

కడప, మార్చి 1 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ , ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమంలో అవగాహన పొంది పకడ్బందీగా, పారదర్శకంగా ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి ధర్మచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లకు కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి. ధర్మచంద్రారెడ్డి, బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి వెంకటరమణ, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి. ధర్మచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లు అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని అలసత్వం వహించిన అధికారుల పైన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్టుకు లోబడి పని చేయాలని తెలిపారు.. ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అందులో భాగస్వామ్యం అయ్యే సిబ్బందికి ముఖ్యంగా ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ మరియు సెక్టోరియల్ ,రూట్ ఆఫీసర్స్ కి మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈనెల 13వ తారీఖున ఎమ్మెల్సీ టీచర్స్ మరియు పట్టభద్రుల ఎలక్షన్ పోలింగ్ ప్రక్రియను దృష్టిలో పెట్టుకొని వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా 93 టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్స్ అదే విధంగా 38 పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్స్ మొత్తంగా 131 కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించబోతున్నామన్నారు. అందుకు ఆయా సిబ్బంది చేయవలసిన విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో మరియు వీడియో రూపంలో క్లుప్తంగా సమగ్రంగా వివరించి ఆయా సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా రెండవ శిక్షణ కార్యక్రమం ఈనెల 10వ తేదీన కూడా ప్రతి ఒక్కరు హాజరు కావలసిందిగా ఆ శిక్షణ కార్యక్రమం ద్వారా మరొకసారి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు పారదర్శకంగా ఎమ్మెల్సీ టీచర్స్ మరియు పట్టబద్రులు ఎన్నికల ప్రక్రియను నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకొని ఆయా సిబ్బంది అందరికీ శిక్షణలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు సెక్టోరియల్ మరియు రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వం త్వరలోనే కాలగర్భంలో కలిసిపోతుంది

-ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

చిన్నమండె ం.మార్చి01 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల శాపనార్థాలతో కాలగర్భంలో కలిసిపోతుందని రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం చిన్నమండెం మండలం కేశాపురం గ్రామంలో కేశాపురం, దిగువగొల్లపల్లి, హరిజనవాడ, సద్దలగుట్టపల్లిలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు సక్రమంగా లేవని, వీధులలో ఎక్కడ చూసినా మురికి నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి ప్రజలు రోగాల భారిన పడుతున్నారని, వీధిలైట్లు ఎక్కడ వెలగడం లేదని వాటిని పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు రమేష్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో పేద ప్రజలు సుఖంగా జీవించాలని కోరుకునే వారని సరుకులు ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కట్టడి చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంవిద్యుత్ చార్జీలు అమాంతం పెంచేశారని ప్రజలపై ఎంతో బారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో ప్రజలందరూ ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించండి

-పోలింగ్ ప్రక్రియపై పిఓలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి - ఎలాంటి పొరబాట్లు జరగరాదు

-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి గిరీష పిఎస్

రాయచోటి.మార్చి01 ప్రభాతవార్త

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పిఓలు పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

కడప ఎడ్యుకేషన్, మార్చి 1, ప్రభాతవార్త:

నెల్లూరులో మార్చి 5, 6 తేదీల్లో శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో జరుగ నున్న ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర మహాసభలను కడప జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా శాఖ అధ్యక్షులు పోగుల వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంబం ధిత పోస్టర్లను, స్టిక్కర్లను, ఆహ్వాన పత్రాలను జిల్లా విద్యాశాఖ ఏడీ మునీర్‌ఖాన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.సుబ్బ రాయుడు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిలు, యాప్ సమస్యలపై చర్చించి తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో జిల్లా మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.చంద్ర మోహన్, టి.రఘుప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం

కమలాపురం, మార్చి 1, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలో ఉన్న యువకులకు అభయ ఎఫౌండేషన్ ఆర్థిక సహకారంతో పట్టణంలో ఉన్న స్థానిక మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ దుర్గా డ్రైవింగ్ శిక్షణ కేంద్రంలో 16 మంది నిరుద్యోగులకు కారు డ్రైవింగ్‌ను అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకు బాల చంద్ర మరియు నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మణికంఠ చేతుల మీదుగా ఉచిత డ్రైవింగ్ శిక్షణను బుధవారం ప్రారం భించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన పేద యువకులకు అభ్యున్నతి కోసం అభయ ఫౌండేషన్ ఎన్నో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అందు లో భాగంగా మదర్ థెరిసా సేవా చారిటబుల్ ట్రస్టుతో కలిసి కమలా పురంలో ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని శిక్షణకు ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్

కడప ఎడ్యుకేషన్, మార్చి 1, ప్రభాతవార్త:

ఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. కడప జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, ఆర్ఎస్‌యూ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆర్ఎస్‌యూ బలోపేతానికి అన్ని జిల్లాల్లో కేంద్రీకరించి పనిచేస్తూ విద్యా రంగ సమస్యలు పరిష్కార సాధన కోసం విభజన హామీలు అమలు కోసం నా వంతు కృషి చేస్తూ ఉద్యమాలు చేస్తా మని ఆయన అన్నారు.

దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న శివప్రసాద్‌నాయుడు

రాయచోటి రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:

సంబేపల్లె మండలంలోని నారాయణ రెడ్డిపల్లె గ్రామం ఎర్రగుంట్లలో (కంది శెట్టి హరినాథ్ నాయుడు) తండ్రి కంది శెట్టి వెంకట నరసింహ నాయుడు దశ దిన కర్మ కార్యక్రమంలో బుధవారం టీడీపీ బీసీ పాల వర్గ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు అలియాస్ గుట్టబాబు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కోటి కె. సుబ్బరామప్ప నాయుడు, కంది శెట్టి కృష్ణదేవరాయలు, కటారు నాగప్పనాయుడు, మాజీ సర్పంచ్ బసయ్య, గిరిగింజకుంట శ్రీనివాసులునాయుడు, బోడెవాండ్లపల్లె సిద్దమ నాయుడు, దుగ్గనపల్లె వెంకట రమణారెడ్డి, కాకలపల్లె వెంకట రామానాయుడు, చిట్రాజ్ మల్లికార్జున్ నాయుడు, మూర్తినేని సురేందర్ నాయుడు, కుటుంబ సబ్యులు, బంధువులు పాల్గొన్నారు.

సమీవుల్లా సేవలు చిరస్మరణీయం

రాయచోటి రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:

కరోనా విపత్కర పరిస్థితుల్లో, ఇతర అనారోగ్యాలతో ఇబ్బందులు పడు తున్నా ఎంతో మందికి విశేష సేవలు అందించిన సేవాతత్వం కలిగిన సమీవుల్లా మృతి చెందడం బాధాకరమని మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహ్మద్‌ఖాన్, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబులు అన్నారు. ఈ సందర్భంగా వారు భౌతిక కాయానికి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

వేంపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :

సమాజాభివృద్ధి కోసం, కొత్త ఆవిష్కరణలు రూపొందించేందుకు ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగా లని మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, ఏపీసీసీ మీడి యా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌కు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు సైన్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని, అప్పుడే విజయవంతంగా తమ భవి ష్యత్తు బంగారు బాటలు వేసుకుంటారన్నారు. ఇప్పటికే ప్రపం చాన్ని ఎన్నో రకాల అభివృద్ధి వైపు నడిపించేందుకు శాస్త్రవేత్తలు ముందున్నారన్నారు. విద్యా ర్థులు ఇష్టపడి చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు రూపొం దించిన ప్రయోగాలను వారు పరిశీలించారు. ప్రాజెక్టులు పనిచేసే విధానం గురిం చి విద్యార్థులు వివరించారు. అనంతరం పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలను తిలకించారు. ఎంఈవో వీరారెడ్డి, గండి దేవస్థాన అసిస్టెంట్ కమీష నరు ముకుందారెడ్డి, కేఎస్ఆర్ఎం కళాశాల అధినేత చంద్ర ఓబుళరెడ్డి (నాని), స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సరోజిని ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటరమణయ్య మృతికి జంకా సంతాపం

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 1, ప్రభాతవార్త

చైతన్య సాంఘీక సేవా సంఘం అధ్య క్షుడు కరుమూరు వెంకట రమణయ్య మృతి పట్ల పుట్టపర్తి సాహితీపీఠం కార్యదర్శి జింకా సుబ్రమ ణ్యం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నెల రోజుల నుండి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయనను బుధవారం ఉదయం 5 గంటలకు రామే శ్వరంలోని ఆయన స్వగృహానికి తీసుకవచ్చారు. ఆయన పార్థివ దేహానికి సాహితీవేత్త జింకా సుబ్రమణ్యం,చార్టెడ్ అకౌంటెంట్ సాధు గోపాలకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయుడు భాస్కర్ రాజు, సత్యనారాయణ, జేవివి నాయకుడు ఆరవేటి చంద్రశేఖర్ రావు, మాజీ సైనికదళ అధికారి వెంకట కొండయ్య, లైబ్రరీ అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, రవిబాబు, శ్రీనివాసులరెడ్డి సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకట రమణయ్య చైతన్య సాంఘీక సేవా సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరెలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసేవారని, రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేవారని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.

బుడ్డశనగల రైతులకు శుభవార్త

దువ్వూరు, మార్చి 1, ప్రభాతవార్త:

జిల్లా పరిధిలో బుడ్డశనగలు సాగు చేసిన రైతులకు రాష్ట్ర వ్యవసాయ సలహా దారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి శనగల కొనుగోలు విషయంలో పలు సమస్యలు వస్తున్నాయని ఆయన దృష్టికి తేగా ఆ విషయాన్ని ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఎం జగన్ బుడ్డశనగల విషయంలో సానుకూలంగా స్పందించడంతో మేలు జరుగు తోంది. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. నవంబరు లో కురిసిన వర్షాల వల్ల బుడ్డ శనగలో నల్ల శనగలు 10 శాతం మేర ఉండడంతో వాటిని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం లేదు. కేవలం 4 శాతం మాత్రమే ఉన్న వాటిని కొనుగోలు చేస్తామని అంతకు మించి ఉంటే కొనుగోలు చేయవద్దని ఆదేశాలు ఉన్నట్లు మార్క్‌ఫెడ్ అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇటీవల బుడ్డశనగల కొనుగోలు కేంద్రాలు పరిశీలించగా ఆ సమయంలో రైతులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన మంగళ వారం తెనాలిలో జరిగిన రైతు భరోసా పంపిణీ సభలో సీఎం దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యపై వినతిపత్రం అందించారు. వెంటనే సీఎం ఈ విషయాన్ని వ్యవసాయాధికారులకు తెలిపి 10 శాతం ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశించారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళి

జమ్మలమడుగు, మార్చి 1, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ జరపాలని మాదిగ లతో పాటు ఉప కులాలకు న్యాయం జరగాలని ఉద్యమంతో పాటు అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జాతి ఉద్యమం తరుపున జోహార్లు తెలియజేస్తు న్నామని మాదిగల ఉద్యమం రాజకీయ పార్టీ అవతరించి దళిత బడుగు, బల హీన వర్గాలకు రాజ్యాధికారం చేసే విధంగా రాబోయే రోజుల్లో మహాజన రాజ్యం స్థాపించడం జరుగుతుందని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు జంగాల మునిస్వామి బుధవారం తెలిపారు. మహా జన సోషలిస్టు పార్టీ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అమరులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పాపోడు, కోట సుబ్బయ్య, జమ్మలమడుగు మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు చింతకు రాముడు, పెద్దముడి యం మహాజన సోషలిస్టు పార్టీ మండ లాధ్యక్షుడు దస్తగిరి, వెంకట సుబ్బయ్య, రాజశేఖర్, ముద్దనూరు హరి కృష్ణ, మంచాల ఓబులేసు, చవిటి బాలస్వామి, చెన్నప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌బికెలలో ఈక్రాప్ బుకింగ్‌ను చేయాలి

జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

గుర్రంకొండ, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని ఆర్‌బికెలలో రైతులు పంటసాగు చేసిన పంట పొలాలకు ఈ క్రాప్ బుకింగ్ తప్పక చేయాలని అన్న మయ్యజిల్లా వ్యవసాయాధికారి ఉమా మహేశ్వరమ్మ అన్నారు. బుధవారం మండలంలోని టి. పసలవాండ్లపల్లి, చెర్లో పల్లి, నడింఖండ్రిగ రైతు భరోసా కేంద్రాలలో ఆర్‌బికెలలో ఈ క్రాప్‌బుకింగ్ రిజిస్టర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇకైవైసి గురించి, ఇ పంట నమోదు, ఎరువుల నిల్వలు ను అడిగి తెలు సుకొన్నారు. రైతులకు సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన భాధ్యత వ్యవ సాయాధికారులపై వుందని అన్నారు. ప్రస్తుతం మండ లంలో రబికి సంభందించి ఈ పంట నమోదు 2420 ఎకరాలు నమోదుతో 1517 మంది రైతులు ఇకైవైసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎఒ రత్నమ్మ, విహెచ్ ఎస్ హేమ, రెడ్డిమద్దక్క, విఎఎ తరుణ్ నాయక్ పాల్గొన్నారు.

అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారమివ్వండి

రాయచోటి డిఎస్పీ శ్రీధర్

గుర్రంకొండ, మార్చి 1, ప్రభాతవార్త

స్థానిక ఇందిరమ్మ కాలనీలో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచార మివ్వాలని రాయచోటి డిఎస్పీ శ్రీధర్ కాలనీవాసులను కోరారు. బుధవారం ఇందిరమ్మ కాలనీలో 5 స్టేషన్‌ల పోలీసులు సుమారు 70 మందితో కాలనీని తమ ఆధీనంలోకి తీసుకొని జల్లెడ పట్టారు. ఈ కాలనీలో ద్విచక్రవాహనాలు, గంజాయి, ఈజిటీజింగ్‌లు జరుగుతున్నాయని స్థానికులు పోలీసులకు సమాచార మివ్వడంతో గస్తీ చేపట్టారు. ఈ గస్తీలో సుమారు 27 ద్విచక్రవాహనాలను పోలీ సులు స్వాధీనం చేసుకొన్నారు. ప్రతి ఇంటినీ తనిఖీ చేయగా రికార్డులులేని వాహ నాలు బయటపడ్డాయి. కాలనీవాసులకు డిఎస్పీ శ్రీధర్ కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులకు ఇళ్ళు కూడా అద్దెకు ఇవ్వ రాదని, కొత్త వ్యక్తులు సంచరిస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. మీరు సమాచారమివ్వకుంటే ఎవరు స్థానికులు ఎవరు బయటవారు గుర్తు పట్టాలంటే కష్టమని చెప్పారు. ఆధార్ లేకుంటే వారికి ఇళ్ళు అద్దెకు ఇవ్వరాదని సూచిం చడంతో పాటు నేరస్తులకు ఆసరా, అండ వుండరాదని అటువంటివారిని ఎవరూ ఉపేక్షించరాదని కోరారు. కానీలో ఒ వ్యక్తి రూ. 100కు రూ. 10 రాపాయలు వడ్డీతో డబ్బులు ఇచ్చి సకాలానికి కట్టకుంటే బాధితుల వద్ద నుండీ ద్విచక్ర వాహ నాలు, కార్లు, వారి వద్ద నుండీ తీసుకొని బయబ్రాంతులకు గురుచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. స్థానిక కాలనీలో ఎటువంటి సమస్య వున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. సమస్యలుంటే నిర్భయంగా చెప్పాలని అన్నారు. ఈవ్ టీజింగ్ చేసేవారి పేర్లుకూడా ఒక అర్జీరూపంలో ఇవ్వాలని పోలీసులు కోరారు. కార్యక్రమంలో సిఐ నేగేంధ్ర, కలకడ ఎస్సై తిప్పేస్వామి, కె.విపల్లి ఎస్ఐ లేకేష్, కలికిరి ఎస్సై లోకేష్‌రెడ్డి, గుర్రంకొండ ఎస్సై దిలీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటివేషనల్ క్లాస్

వేంపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :

అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర, చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం వేంపల్లె లోని తలిశెట్టి జడ్పీ బాలుర ఉన్నత పాఠ శాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాల చంద్ర, రీడో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఈశ్వరయ్య, మదర్ థెరిస్సా ఛారి టబుల్ ట్రస్టు విజయ్‌కుమార్, లెనిన్‌బాబు, రిటైర్డ్ వార్డన్ నాగన్న, చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు రామాంజనమ్మ పాల్గొన్నారు.

సమకాలిన సాంకేతికతకు ప్రతిబింబం

జమ్మలమడుగు, మార్చి 1, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉపాధ్యా యులు, యువ రచయిత పుట్టా ఓబులేసు రాసిన సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్త కం ప్రస్తుత ప్రపంచంలోని సమకాలీన సాంకేతిక ప్రగతికి ప్రతిబింబమని కలికిరి పాలి టెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రొఫెసర్ కె.అంకయ్య కుమార్ అన్నారు. జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణ పరిధిలోని సాయి పరమేశ్వరా డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కకుండా భాస్కర్ నేతృత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పుట్టా ఓబులేసు రాసిన సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పార్థసారధి, డా.నారాయణరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, చంద్రమౌళి, రాజు, డా.గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన బండలాగుడు పోటీలు

జమ్మలమడుగు, మార్చి 1, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పల పాడు గ్రామంలో బుధవారం లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన ఎడ్ల బల ప్రదర్శన కార్య క్రమాన్ని ప్రారంభించారు. పోటీలను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అగ్గారపు శ్రీనివాసులుపై దాడి హేయమైన చర్య : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి భర్త కుతుబుద్దీన్ మరో 20 మందితో కలిసి వైసీపీ నాయకులు పట్టణ పద్మ శాలీయ సంఘం అధ్యక్షులు అగ్గారపు శ్రీనివాసులు ఇంటికి వెళ్లి దాడి చేయ డం హేయమైన చర్య అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అకారనంగా వైసీపీ నాయకునిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నామన్నారు.

నాపై దాడి చేసిన వారిని కఠినంగాశిక్షించాలి

మంగళవారం రాత్రి కాలేజీ రోడ్డులో ఉన్న నా ఇంటి వద్దకు వచ్చి దాడి చేసిన 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి భర్త కుబుద్దీన్ మరో కొందరు దాడి చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు అగ్గారపు శ్రీని వాసులు కోరారు.

అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న

రామాపురం.మార్చి01 ప్రభాతవార్త

అన్నిదానాల్లో కన్నా అన్నదానం మిన్న అని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మహ మ్మద్ అన్నారు. మండలంలోని బండపల్లి సమీపంలోని ప్రేమాలయంలో బుధవారం రాయచోటి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వెంకటరమణ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు సురేష్, కూతుర్లు పద్మావతి, సుజాత ఆర్థిక సౌజన్యంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగ డం అన్నారు. అనంతరం దాతలు మాట్లాడుతూ మా తండ్రి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగిందని, అలాగే రాబోయే రోజులలో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్‌చంద్ర, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్‌నాయక్, ఆశ్రమ మేనే జర్ సుబ్బయ్య, దాత కుటుంబ సభ్యులు రామాంజి, అఖిల, తనుష్వి, మహా లక్ష్మీ, పవన్, సాయి, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు కొనుగోళ్లు ప్రారంభం

కడప మార్చి 1, ప్రభాతవార్త

రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా సమస్యను సమ న్వయంతో పరిష్కరించి పసుపు కొను గోళ్లను ప్రారంభించడం జరిగిందని కడప రెవెన్యూ డివిజ నల్ అధికారి ధర్మ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కడప రెవిన్యూ డివిజనల్ అధికారి చాంబర్ నందు పసుపు కొనుగోళ్ల సమస్యపై సంబంధిత అధికారులు, రైతులు, అసోసియేషన్ సభ్యులతో సమావేశం జరిగింది. సందర్భంగా కడప రెవిన్యూ డివిజనల్ అధికారి ధర్మచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పసుపు కొనుగోళ్ల సమస్య పై చొరవ తీసుకొని సంబంధిత అధికారులు, రైతులు, అసోసియేషన్ సభ్యులతో సమావేశ పరచి రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా సమస్యను సమన్వయంతో పరిష్కరించడం జరిగిందని, పసుపు కొనుగోళ్లను ప్రారంభిం చు టకు సమ్మతి తెలుప డంతో సదరు పసుపు కొనుగోలు ఈనాటి నుండే ప్రారం భించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో ఆర్ జె డి ఎం కడప పి రామాంజనేయులు, ఆర్డి డిఎం కడప పి లావణ్య, ఏడిఎమ్ జి ఆజాద్ వలి, ఏఎంసి చైర్ పర్సన్ బంగారు గంగాదేవి, అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, ట్రెజరర్ జి మహేష్ పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

– ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు

బద్వేలు అర్బన్, మార్చి 01 ప్రభాతవార్త :

బద్వేలు మరియు పోరుమామిళ్ళ ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం పోరు మామిళ్ళ, బద్వేలు నుండి తిరుణ్ణామళైకు ఈ నెల 6వ తేదీన హోళీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని అరుణాచల గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అరుణాచల గిరి ప్రదక్షిణకు భక్తుల సౌకర్యార్థం బద్వేలు, పోరుమామిళ్ళ నుండి రాత్రి 8 గంటలకు బయలు దేరి బద్వేలు నందు 9 గంటలకు బయలుదేరి ఉదయం 5 గంటలకు తిరుణామళై అరుణాచలకు చేరుకొని గిరి ప్రదక్షిణ తరువాత అదే రోజు 7వ తారీఖున రాత్రి 9 గంటలకు అరుణాచలం నుండి తిరిగి బయల్దేరుతుందన్నారు. బద్వేలు, పోరుమామిళ్ళ పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ బస్సుకు బస్ స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ నందు గానీ, ఆన్‌లైన్‌లో గానీ ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవచ్చని వారు తెలియజేశారు.

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

– 14వ వార్డు ఇన్‌ఛార్జ్ సరితాల మౌలాలి

బద్వేలు అర్బన్, మార్చి 01 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా అవస రాల దృష్ట్యా ప్రజలకు అవసర మైన వసతులు కల్పించే విధం గా కృషి చేస్తామని 14వ వార్డు ఇన్‌ఛార్జ్ సరితాల మౌలాలి అన్నారు. బుధవారం ఉదయం వార్డులో నూతన వృద్ధాప్య మరియు వితంతు పింఛన్లను వార్డు వాలంటీర్లు గృహ సారథులతో కలిసి అంద జేశారు. అనం తరం వార్డు ఇన్‌ఛార్జ్ సరితాల మౌలాలి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు తమకు మద్దతు తెలియజేశారని, అయితే వార్డులోని ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే అనేక మందికి వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లతో పాటు అనేక నూతన పింఛన్లను మంజూరు చేయించడం జరిగిందని, జగనన్న గృహాలు లేని అర్హులైన వార్డు ప్రజలకు జగనన్న గృహాల ద్వారా పక్కా గృహాలు కొంత మందికి ఏర్పాటు చేయించామని, అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయడం జరిగిందన్నారు. అలాగే వార్డులో ఎక్కడ డ్రైనేజీ కాలువలు స్తంభించినా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయిస్తూ నీటి సమస్య ఏర్పడినా ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా వార్డులో నీటి సమస్యను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. వార్డు ప్రజలకు సేవ చేయడం తమ లక్ష్యంగా భావిస్తున్నామని, వార్డులో ప్రభుత్వ పథకాలు అందని అర్హులైన వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో వాలంటీరు శ్రీని వాసులు, గృహ సారథులు షేక్ హఫీజ్ సలీం, షేక్ పీరాన్ సాహెబ్ పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలు నివారించండి

కలెక్టర్ విజయరామరాజు

కడప మార్చి 1, ప్రభాతవార్త

మాతా, శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి విజయ్ రామరాజు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలు ,లింగ నిష్పత్తి, ఫామిలీ డాక్టర్ పథక అమలు తదితర అంశాల పై వైద్యులు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు,జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మతో కలసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు సంబంధించి నిర్దేశించిన రికార్డులను సక్రమంగా నమోదు చేసి సేవలు అందించాలని అన్నారు.గర్భవతులకు ప్రభు త్వం అందించే పౌష్టికాహారం విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా చూసుకోవాలన్నారు. ఐసిడిఎస్, రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో మాత,

గ్యాస్ ధరలు పెంపు దుర్మార్గం : సిపిఎం

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు ఉపయోగించే ఎల్‌పిజి గ్యాజ్ సిలిండర్ ధరలు పెంచడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ సిలిండర్ ధర రూ.50, వాణిజ్య సిలెండర్ ధర రూ.350లను పెంచడం సరికాదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు కష్టాలు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే రెండు సార్లు పెంచడం అన్యాయమన్నారు. రెండేళ్ళుగా సిలిండర్ సబ్సిడీలను కూడా బ్యాంకుల్లో జమ చేయడం లేదన్నారు.ఆర్థికమాంద్యం వల్ల చికితిపోతున్న స్వయం ఉపాధి మరింత దుర్బస్థితికి చేరుకుంటుందని తెలిపారు. వెంటనే వంటగ్యాస్ పెంపు ధరలను ఉపసంహరించి, సబ్సిడీని పునరుద్ధరించకపోతే లేనిచో జిల్లా వ్యాప్తంగా నిరసనలు దిగుతామని తెలిపారు.

ముందస్తు అరెస్టు ఖండిస్తున్నాం : సిపిఐ

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :

సిపిఐ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం సిపిఐ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమని జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రూ.1.80 లక్షలు సరిపోలేదని రూ.5లక్షలు ఇవ్వాలని, టిడ్కోగృహాలను త్వరిత గతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలని కోరుతూ నేడు చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో పోలీసులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నాయకులను ఇండ్లల్లోని అరెస్టులకు పాల్పడడం పిరికిపంద చర్యగా అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రశ్నించు గొంతులను అపలేరని ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. టిడ్కో గృహాలను పూర్తిచేసి లబ్దిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

జ్ఞానాంభిక కళాశాల పూర్వపు విద్యార్థిని ఔదార్యం

మదనపల్లెక్రైం, మార్చి 1 ప్రభాతవార్త

మదనపల్లె పట్టణంలోని శ్రీ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాల పూర్వపు విద్యార్థిని ఎస్.సింధు బికాం కంప్యూటర్ అప్లికేషన్‌లో పూర్తి చేసి విప్రో టెక్నాలజీలో రిసోర్స్ మేనేజ్‌మెంటులో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తోంది. పేద విద్యార్థులు గుర్తుకు వచ్చి ఇప్పుడు తన సంపాదనలో కొంత ఇవ్వాలని భావించి తాను చదివిన కళాశాలలోనే నలుగురు విద్యార్థులకు తనవంతు సాయం చేసింది. ఈ సాయం పొందిన విద్యార్థులు హిమబిందు బయోటెక్ మూడవ సంవత్సరం రూ.10వేలు, యశ్వంత్ మూడవ సంవత్సరం బిజెడ్‌సి చదువు తున్నాడు రూ.10వేలు, రెండవ సంవత్సరం చదువుతున్న గౌతమికి రూ.5వేలు, రెండవ సంవత్సరం చదువుతున్న నిరంజన్‌రెడ్డికి రూ.5వేలు చొప్పున సాయాన్ని అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమా దేవి, సింధు తల్లి మంజుల పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గాలికుంట టీకాలు

రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం పెద్దకుర పల్లె పంచాయితీలోని తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పాడి ఆవులకు ఉచిత గాలి కుంట టీకాలు పశువైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పశు వైద్య శిబిరంలో పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ టీకాలు వేయడంతో పాటు పశువులను శుభ్రంగా కడిగి మంచి ప్రదేశాల్లో ఉంచాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.దామోదర్‌రెడ్డి, సర్దార్‌బాషా, అలీషా, రైతులు పాల్గొన్నారు.

ఉత్తుత్తి బటన్ నొక్కి రైతులను మోసగిస్తున్నారు

మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త

రైతులను వైకాపా ప్రభుత్వం ఉత్తుత్తి బటన్‌నొక్కి మోసగిస్తోందని స్థానిక టిడిపి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అన్నారు. మండలంలోని గుంతలపేటలో బుధవారం టిడిపి కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పార్టీ అధికారి ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మక్ యోజనా పథకంకింద రైతులకు డబ్బులు పంపిణీ చేస్తే ఆ డబ్బును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పంచి నట్లుగా తెనాలిలో బటన్ నొక్కారని గుర్తు చేశారు. కౌలు రైతులకు రూ.30కోట్లు మాత్రమే ఇస్తూ తానే రైతుభరోసా ఇస్తున్నట్లు ప్రకటనలు చేయడం సమంజసం గా లేదన్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా ఇవ్వలేని వైకాపా ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. 90శాతం సబ్సిడీ మీద డ్రిప్ పరికరాలు పంపిణీ చేసిన ఘనత తెలుగుదేశంకు చెందుతుందన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు పెద్దఎత్తున మండల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ నెల 10న సాయంత్రం 4గంటలకు బహిరంగసభ ఉంటుందని తెలిపారు. కార్య క్రమంలో టిడిపి నాయకులతో పాటు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి గట్టు వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త

నేటినుంచి గట్టు వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు కమిటీ నిర్వాహకులు తెలి పారు. చెంబకూరు పంచాయితీ కేంద్రంలో ప్రతి ఏడాది ఈ ఉత్సవాలు 15 రోజులు జరుగుతాయన్నారు. 2న అంకురార్పణ, 3న ధ్వజారోహణం, సూర్య ప్రభ వాహనం, 4న సింహవాహనం, 5న శేషవాహనం, 6న హనుమంతు వాహనం, 7న జగవాహనం, 8న కల్యాణం, గరుడవాహనం, 9న రథోత్సవం, 10న తెప్పోత్సవం, 11న వసంతోత్సవం, ధ్వోజారోహణ, 12న పుష్పపల్లకి, 13న శయణోత్సవం, 14న మేలుకొలువు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోని రాయల్టీలను చేపట్టాలి

ఎర్రగుంట్ల మార్చి 1, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకుండా ప్రైవేటు సంస్థల ద్వారా రాయల్టీ వసూలు చేయడం ఇబ్బందికరంగా ఉందని ప్రభుత్వమే రాయల్టీ చేపట్టే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి తమ సమస్య పరిష్కరించాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని ఎర్రగుంట్ల నాపరాయి పరిశ్రమ యజమానులు స్లాబ్ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ నేతలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను విన్న వించుకున్నారు. ఎర్రగుంట్ల నాపరాయి పరిశ్రమ ద్వారా వేలాదిమంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. హిల్ సైడ్ ఎస్టేట్ అనే ప్రైవేట్ సంస్థకు టెండర్ ఒప్ప చెప్పి, జిల్లాలోఎక్కడబడితే అక్కడ చెక్ పోస్ట్ లను ఏర్పాటుచేసి, నాపరాయి పరిశ్రమ ద్వారా వెలువడే వేస్టు రాయి అయినా బాదురాళ్లను తరలించే వాటికి రాయల్టీ పేరుతో ఇబ్బందులు గురి చేస్తున్నారని కావున ప్రభుత్వమే రాయల్టీ చేపట్టే విధంగా ఉన్నతాధికారులతో చర్చించాలని విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి నాపరాయి పరిశ్రమ యజమానులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో పాటు ఎర్రగుంట్ల మండల వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ సురేంద్ర నాథ్ రెడ్డి, గనుల పరిశ్రమ యజమానులు పాల్గొన్నారు.

ముస్లిం సమాజ ఖబరస్తాన్‌కు మౌలిక వసతులు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు మార్చి 1, ప్రభాతవార్త

పట్టణంలోని ఖభర స్థాన్‌కు మౌలిక వసతులు కల్పించి ముస్లిం సమాజానికి ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ముస్లిం మైనారిటీ నాయకుల ఆహ్వానం మేరకు ఆయన జామ్యా మసీదు పక్కనే ఉన్న ఖభరస్థాన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీలు కోరిన అభివృద్ధి అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. మార్చి 7న ముస్లింలకు ఎంతో పవిత్రమైన పెద్దల పండుగ ఉన్న నేపథ్యంలో కబరస్థాన్ మైదానంలో లైటింగ్ కావాలని కోరగా తక్షణమే లైటింగ్ ఏర్పాటు చేస్తానని, సిమెంట్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వంతో చర్చించి జామి యా మసీదు పాలకమండలి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జామియా మసీదు ఖబరస్థాన్‌లో నెలకొన్న సమస్యలన్నింటినీ రంజాన్ మాసం ప్రారంభం నాటికి పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, సౌరి సుభాష్ రెడ్డి, మైనారిటీ కౌన్సిలర్లు కమాల్ భాష, ఎల్లాల మహమ్మద్ గౌస్, వడ్ల ఖలీలుల్లార్ టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు అక్రమ్ మహ మ్మద్ గౌస్, వైసిపి నాయకులు వడ్ల దాదా పీర్, షేక్ నూరి, ఇదాయత్ ముస్లిం మైనారిటీ మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంలోనే యువతకు ఉపాధి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి

పీలేరు, మార్చి 1 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీలోనే యువతకు ఉపాధి అంటూ నారాలోకేష్ ప్రజల్లోకి పాదయాత్రలో అనేక సంక్షేమ పథకాలతో వస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల ప్రకారం రాష్ట్రసాదికార బిసి సంఘం కార్యదర్శి పురం రామ్మూర్తి పీలేరులో మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు మహిళలకు ఆర్తికంగా ఎదగాలని యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే నారా లోకేష్ ముఖ్య ఉద్దేశంతో పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. యువత భావితరాల భవిష్యత్తుకు పునాది కోసం యువగళం పేరును నిర్ణయించడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గంలో మూడురోజులు పాటు జరిగే నారా లోకేష్ పాదయాత్రకు టిడిపి శ్రేణులు అనుబంధ సంఘాలు, ప్రజలు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా చంద్రశేఖర్‌రెడ్డి

కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా తాడిపత్రి జూనియర్ సివిల్‌జడ్జిగా ముదివేటి చంద్ర శేఖర్‌రెడ్డి బుధవారం పదవీబాధ్యతలు చేపట్టినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కురబలకోట మండలం అడివిపల్లెకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి కురబలకోట హైస్కూల్‌లో 10వ తరగతి మదనపల్లెలోని బిటికళాశాలలో డిగ్రీ చదివారు. తిరుపతి ఎస్‌వి యూనివర్శిటిలో ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎంచదివారు. మదన పల్లెలో ఐదేళ్ళు లాయర్ వద్ద స్టెనోగ్రాఫర్‌గా పనిచేశారు. 2006లో కర్నూల్ జిల్లాలో స్టెనోగ్రాఫర్‌గా ప్రభుత్వ సర్వీసులో చేరారు. అనంతరం కర్నూల్, నంద్యాల కోర్టులో 16ఏళ్ళ పాటు స్టెనోగ్రాఫర్‌గా పని చేశారు. గత ఏడాది హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేయడంతో జనవరిలో జడ్జి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ సివిల్‌జడ్జిగా ఎంపిక అయ్యారు. తాడిపత్రిలో జూనియర్ సివిల్‌జడ్జిగా బాధ్యతలు చేపట్టడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు అయనను అభినందించారు.

మిట్స్ ప్రొఫెసర్‌కు జాతీయ స్థాయి అవార్డు

కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.యోగావివేకానందకు జాతీయ స్థాయి అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జ్యోతిబాపూలే విశ్వవిద్యా లయంలో ఐవిఐ కొలకత్తా ద్వారా కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం ఐఈఐ యంగ్ ఇంజనీర్స్ అవార్డు 2021లో జరిగిన 35వ నేషనల్ కన్వర్షన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ ప్రారంభంలో ఆయనకు అవార్డును ప్రధానంచేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో పరిశోదనా, అభివృద్ధి చేసినందుకు అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. ప్రొపెసర్‌ను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

పేద విద్యార్థులకు పుస్తకాలు వితరణ

మదనపల్లెక్రైం, మార్చి 1 ప్రభాతవార్త:

పట్టణంలోని చైతన్య స్వచ్ఛందసేవా సంస్థలోని పేద విద్యార్థులకు సిఐ మురళీ కృష్ణ, గుడ్‌విల్ కంప్యూటర్ వ్యవస్థాపకులు అజయ్‌కుమార్ చేతుల మీదుగా ఈ పుస్తకాల పంపిణీ చేశారు. అజయ్‌కుమార్, బిందు దంపతుల కుమార్తె రెడ్డిలక్షిత అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సిఐ మాట్లాడుతూ సరస్వతీ దేవి కటాక్షానికి క్రమశిక్షణ తోడైతే వ్యక్తిగత జీవితం పరిపూర్ణమవుతుందని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, వంటి సామాగ్రి సుమారు రూ.20 వేలు కలిగిన స్టేషనరీని వితరణగా సిఐ అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ చంద్రమోహన్, ఏఎస్ఆర్‌గ్రూప్స్ అధినేత సుధాకరెడ్డి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవ స్థాపకులు ఆనందం, నిర్వాహకులు కవితా రాణి, జీవిఎస్ బాబు, జీఆర్‌టి పాఠశాల హెచ్ఎం తేజ, న్యాయవాది బాలజ్యోతి, హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చౌడమ్మ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, మార్చి 1, ప్రభాతవార్త:

కడప నగరంలోని చౌడమ్మ వృద్ధాశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, ఏపీ నియమావళి 2011ను వివరించారు. సంరక్షణ, భద్రత కల్పించాల్సిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధి పూర్వకంగా వ్యవహరించిన అట్టి వారు శిక్షార్హులు, శిక్షా కాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము, గరిష్టంగా రూ.5వేలు లేదా రెండింటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. అర్హులు తగిన సమాచారం ఓసం సూచనలు, న్యాయ సేవలకై ప్రతి ఆర్డీవో కాకార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఏమైనా సమస్యలున్నా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు. అలాగే ప్రభుత్వ బాలుర వసతి గృహంను కూడా పరిశీలించి న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ మరియు పిల్లలు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు...ముగ్గురు అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:

మాజీ కౌన్సిలర్ ఎ.శ్రీనివాసులు మొన్న జరిగిన ఎమ్మెల్సీ నామినేషన్లలో భాగంగా టీడీపీ నేత కుతుబుద్దీన్ దృష్టిలో ఉంచుకొని ఓ పోస్టును పెట్టడంతో కుతుబుద్దీన్ ఆయన వర్గీయులు కొంత మంది అగ్గారపు శ్రీనివాసులుపై మంగళవారం అర్ధరాత్రి దాడి చేశారు. దీంతో గాయపడిన అతన్ని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని కుతుబుద్దీన్ మరో ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో బుధవారం హాజరుపరిచారు.

ఆప్‌కి ఆవాజ్ నగర నూతన కమిటీ ఎన్నిక

కడప ఏడురోడ్లు, మార్చి 1, ప్రభాతవార్త:

నగరంలో ఆప్‌కి ఆవాజ్ మహాసభ ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఆరీఫ్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది. మహాసభ అనంతరం కడప నగర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బుల్ బాషా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ వివరాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల ఐక్యత కోసం రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరుచుకుంటూ ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు పోతోందని నేడు మనకు పాలించే పాలకులు మైనార్టీలకు వాళ్ల రాజకీయ, స్వార్థం కోసం పదవులను కట్టబెడుతున్నారే తప్ప మా వర్గానికి అన్యాయం జరుగుతుం దని ఎదిరించి మాట్లాడే నాయకుడే లేకపోవడం బాధాకరమన్నారు. ఆప్ కి ఆవాజ్ నగర కమిటీ ఎన్నికలో నగర అధ్యక్షులుగా సయ్యద్ అబిద్ హుసేన్, ఉపాధ్యక్షులుగా ముస్తాక్ బాషా, ఫయాజ్, ఆరీఫ్, నగర ప్రధాన కార్యదర్శిగా హైదర్, కార్యదర్శిగా సయ్యద్ మౌలా, మాబు, ఆప్‌కి ఆవాజ్ నగర మహిళా కన్వీనర్‌గా హమీద ఖానంను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

యాచకులకు భోజన ప్యాకెట్లు పంపిణీ

కడప వైద్యవిభాగం, మార్చి 1, ప్రభాతవార్త:

మనం బతకడమే బతుకు కాదని మన చుట్టూ ఉన్న పేదలను, యాచకుల కడుపు నింపి వారిని బతికించాలని శాంతి సేవా సొసైటీ సభ్యులు అయ్యరి రమేష్ బాబు అన్నారు. తన కుమారుడి 2వ పుట్టిన రోజు సందర్భంగా శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని యాచకులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా వేల రూపాయలు ఖర్చు చేసి కుటుంబ సభ్యులతో జరుపుకోవడం కన్నా ఒక పూట తిండి గడిస్తే మరో పూట ఎలాగని ఎదురుచూసే యాచకులు మన చుట్టూ ఎందరో ఉంటారని అలాంటి వారి కడుపు నింపితే మనకు, మన బిడ్డలకు సకల ఆశీర్వాదాలు, దీవెనలు వస్తాయని దానధర్మాల ద్వారా సంతృప్తి కలుగు తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి మోహన్, మనోహర్, రాదేష్, సుశీల్, బాబు, గోపాల్ పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో మెరుగైన వైద్య సేవలు

- న్యూరో సర్జన్ డా.జగదీశ్వర్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, మార్చి 1, ప్రభాతవార్త:

జిల్లా ప్రజలకు రాబోయే రోజు ల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందజేస్తామని జగదీష్ న్యూనో కేర్ వైద్యశాల 10వ వార్షికోత్సవ సందర్భంగా న్యూనో సర్జన్ డా.డి.జగదీశ్వర్‌రెడ్డి పేర్కొ న్నారు. సీఎస్ఐ హైస్కూలు ఎదురుగా ఉన్న జగదీష్ న్యూరో కేర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా వైద్యశాల స్తాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని 1500పైన అనుబంధ వైద్యశాలలో మెదడు, వెన్నముక, అతి క్లిష్టమైన ఆప రేషన్లు విజయవంతంగా నిర్వహించి ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. 11వ సంవత్సరంలో అడుగిడుతున్న శుభ సందర్భంగా జగదీష్ న్యూరో కేర్ వైద్యశాలలో మరింత మెరుగైన వైద్యం, 24 గంటలు ఎమెర్జన్సీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఆధునిక పరికరాలతో ఉపయోగించడం ద్వారా అత్యం త క్లిష్టమైన మెదడు, వెన్నముక ఆపరేషన్లు కూడా సురక్షితంగా నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. పేదలకు వైద్యంలో రాయితీలు అందిస్తామని తెలి పారు. అనుబంధ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు చేయించడం జరుగు తుందని తెలిపారు. సమావేశంలో డా.మోహన్, మురళీకృష్ణ, మత్తు వైద్యులు డా.హర్ష వర్ధన్‌రెడ్డి, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

హజ్‌హౌస్‌ను నిర్వీర్యం చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం

కడప వైద్యవిభాగం, మార్చి 1, ప్రభాతవార్త:

హజ్‌హౌస్‌ను నిర్వీర్యం చేస్తున్నారని సీఎం, డిప్యూటీ సీఎంలపై కడప, గుంటూరు టీడీపీ ఇన్‌ఛార్జిలు అమీర్‌బాబు, నసీర్ అహ్మద్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా హయాంలో నిర్మించిన హజ్ హౌస్‌ను వినియోగంలోకి తీసుకోవా లన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలు జిల్లా మైనార్టీలకు జరుగుతున్న అన్యాయం వారి కళ్లకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. సదరు శాఖకు మంత్రి గా ఉండి ఏమి చేస్తున్నారని ఎప్పటికైనా హజ్ భవనం మీద శ్రద్ధ తీసుకొని మసీదులో ప్రార్తనలు జరిగేలా చూడాలని హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధులు మన్నూర్ అక్బర్, ఆమూరి బాలదాసు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు జిలానీ, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసిర్ అలీ, సుబ్బరాయుడు, రెడ్డయ్య, ఐటీడీపీ నరసింహా, సుభాన్ పాల్గొన్నారు.

విజయవంతంగా గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు మార్చి 1, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానం వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి అభినందనీయులని వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు కొనియాడారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన అభినందన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మీదేవి నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే రాచమందు శివప్రసాద్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి నియోజకవర్గంగా నిలవడం సంతోషకరమన్నారు కౌన్సిలర్ పిట్టా బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడుపెన్నడూ లేని విధంగా అధికారం చేపట్టిన మూడు సంవత్సరాలకే ఏర్పాటు చేసిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు పొద్దుటూరు నియోజక వర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఎమ్మెల్యే రాచమలకు ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి ,భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ, అనిల్ కుమార్ రాగుల శాంతి మీగడ దీప్తి వార్డు ఇన్చార్జులు డీలర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి : ఎంపిడీవో

ఎర్రగుంట్ల మార్చి 1, ప్రభాతవార్త

ఎర్రగుంట్ల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీల ఇల్ల నిర్మాణ పనులు వేగం పెంచాలని ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, ఎమ్మార్వో నాగేశ్వరరావు, ఎర్రగుంట్ల రూరల్ సచివాలయ సెక్రటరీలకు సూచించారు. బుధవారం ఎంపీడీవో సభా భవన్‌లో జరిగిన గ్రామీణ ప్రాంతాల సచివాలయ సిబ్బంది సమావేశంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, ఎమ్మార్వో నాగేశ్వరరావు సచివాలయ రూరల్ సెక్రెటరీ లకు పలు సూచనలు జారీ చేశారు. రూరల్ పరిధిలోని ఇళ్ళ నిర్మాణాల జాప్యం జరుగుతున్న విషయంలో జిల్లా ఉన్నతాధికారులు ఆగ్రహంగా ఉన్నారని ఇంటి నిర్మాణ పనులు త్వరగా చేపట్టేలా లబ్ది దారులను ప్రోత్సహిం చాలని, జగనన్న కాలనీలను నిత్యం పర్యవేక్షించి పనులు వేగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రూరల్ సెక్రటరీలకు తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్

చెత్త సేకరణలో ఎక్కడా ఫిర్యాదు రాకూడదు

పులివెందుల రూరల్, మార్చి 1, ప్రభాతవార్త :

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణలో ఎక్కడా ఫిర్యాదు రాకూడదని మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. పులివెందులలోని శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను ఉదయం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటా తడిచెత్త, పొడిచెత్త సేకరణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీని పరిశీలించారు. వాలంటీరు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి పింఛను మొత్తాన్ని అందించాలని తెలిపారు. ప్రతినెలా మాదిరే ఈ నెల కూడా పింఛన్ల పంపిణీలో జిల్లాలో పులివెందులను మొదటిస్థానంలో నిలపాలని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో విజయశేఖర్

రాయచోటి.మార్చి01 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌ను జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి విజయశేఖర్ బుదవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరోగా రావడం జరిగిందని జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, లిక్కర్, గ్యాంబ్లింగ్ నివారణపై ఉక్కుపాదం మోపి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సమీవుల్లా సేవలు చిరస్మరణీయం

-సేవా తత్వం కలిగిఉన్న సమీవుల్లా మృతి చెందడం చాలా బాధాకరం

-ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి టౌన్.మార్చి01 ప్రభాతవార్త

కరోనా విపత్కర పరిస్థితిలలో ఇతర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఎంతో మందికి విశేష సేవలు అందించిన సేవాతత్వం కలిగిన సమీవుల్లా మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. బేపారి మహమ్మద్‌ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, షబ్బీర్ అహమ్మద్, అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం అలీమాబాద్ వీధికి చెందిన సమీవుల్లా మదీనా మసీద్ అంబులెన్స్ డ్రైవర్ పని చేస్తూ ఆపదలో ఉన్న వారికి సేవలు అందిస్తున్న విషయం అందరికి విధితమే ఈ మధ్యకాలంలో పీలేరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో భారీగా గాయపడడంతో వారి కుటుంబ సభ్యులు ఆద్వర్యంలో వారు వేలూరు సిఎంసి హాస్పిటల్ వైద్య సేవలు పొందుతూ మృత్యువాత పడడం జరిగింది. దీంతో పట్టణంలో వారి నివాసం వద్ద వారి భౌతికకాయానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అంద జేశారు. వారితో పాటు పలువురు మైనార్టీలు పాల్గొన్నారు.

మహాభారత శ్రవణంతో ధర్మోభద్ద జీవనం

-వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు.మార్చి01 ప్రభాతవార్త

మహాభారత నాటక సారాంశాన్ని విన్నవారికి ధర్మోభద్ద జీవనాన్ని గడిపే అవకాశం ఉంటుందని వైస్ ఎంపిపి మిట్టపల్లి యదు భూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం గాలివీడు పట్టణంలోని స్థానిక చిన్నపరెడ్డి మిషన్ ప్రాంతంలో మహాభారత యజ్ఞ నాటక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం వారిని దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. 18 రోజులు పాటు నిర్విరామంగా నాటక ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటకాలు, కళలపట్ల ఉన్న మక్కువతో ప్రజలలో దైవ చింతన, ధర్మం, విలువలతో కూడిన జీవన విధానం అలవర్చుకునేందుకు మహాభారతం లాంటి యజ్ఞ ప్రదర్శనలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు సుబ్బారెడ్డి, గోరాన్‌చెరువు నాయకులు బ్రహ్మానందరెడ్డి, వెంకట్రాది, ఎంపిటిసి శ్రీనివాసులు, నాగార్జుననాయుడు, గంగాధర్‌నాయుడు, దేవానంద నాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

వీరబల్లి.మార్చి01 ప్రభాతవార్త

పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి జాగ్రత్తలు పాటించాలని మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి పేర్కొన్నారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా బుదవారం ఆయన మండల పరిదిలోని మట్లి పెద్దూరు కస్పాలో గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగార్జునాచారి మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు ముందస్తుగా పశువైద్యుల సలహాలు ప్రకారం టీకాలు వేయించాలన్నారు. తద్వారా పశువులను వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. అనంతరం పశువైద్యులు జయప్రకాష్ వ్యాధి లక్షణాలు వ్యాధి వలన కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. ఈనెల 11వ తేదీ వరకు ప్రతి పల్లెలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఒక రోజు చొప్పున ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గుదె నాగభూషణం నాయుడు,

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రాజంపేట అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

రాజంపేట పట్టనం బైపాస్ రోడ్డులో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మరణించాడు. బైపాస్ రోడ్డులోని ఓ కళ్యాణమండపం సమీపంలో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో వ్యక్తి తల చిద్రమైంది. ఇంకా ఆచూకి తెలియలేదని ఎస్ఐ బత్స వత్సలం తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బ్రహ్మంగారి హుండీల ఆదాయం రూ.15.05 లక్షలు

బ్రహ్మంగారి మఠం, మార్చి 01 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా 15,05,470 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మఠం ప్రాంగణంలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి జ్యేష్ఠ పుత్రుడు వెంకటాద్రి స్వామి, వారి సోదరుడు దత్తాత్రేయ స్వామి సమక్షంలో భక్తులు, ఆలయ సిబ్బందితో హుండల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగింది. ఇందులో నగదుతో పాటు, 7.5 గ్రాములు బంగారు, 38 గ్రాములు వెండి వస్తువులను భక్తులు స్వామివారికి సమర్పించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

జగన్ పేదలవైపు ఉన్నానని చెప్పడం హాస్యాస్పదం

వేంపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికలు క్లాస్‌వార్, పేదలు ఒకవైపు, పెత్తందారులు మరోవైపు తాను పేదల వైపు ఉన్నానని, ప్రతిపక్షాలు పెత్తందారుల వైపు ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదం అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఉన్న ముఖ్యమంత్రుల్లో అత్యంత ధనవంతుడు జగన్, అత్యంత పేదరాలు మమతా బెనర్జీ అన్నారు. ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన సంపాదనకు హద్దే లేదన్నారు. వైట్, బ్లాక్ మనీ కలిపితే ప్రస్తుతం జగన్ ఆస్తి విలువ అదానీ, అంబానీ ఆస్తుల కంటే ఎక్కువగా ఉంటుందనడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. జగన్ దృష్టిలో మేనిఫెస్టో ఒక చిత్తుకాగితం, నవరత్నాలకే దిక్కు లేదు.. రంగురాళ్లు, గులకరాళ్లు, గుండ్రాల్లుగా మారిపోయాయని ఎద్దేవా చేశారు. మాట తప్పడం, మడమ తిప్పడం జగన్ దినచర్యగా మారిందని, అధికారంలోకి వచ్చిన మరుక్షణమే విశ్వసనీయత కోల్పోయారన్నారు.

గంగమ్మ జాతరలో సిరిమాను మహోత్సవం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:

ఫిబ్రవరి నెల 21, 22 తేదీల్లో జరిగిన గంగమ్మ జాతర రోజున ఏర్పాటు చేసిన సిరిమానును బుధవారం కిందికి దించారు. ఈ సందర్భంగా జాతర జరిగిన రోజు నిండు తిరుణాల రోజున ఎత్తిన సిరి మానును ఎనిమిది రోజులు మళ్లీ భక్తిశ్రద్ధలతో మట్టూ ప్రాంతాల వారు అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించి సిరిమాను వంద మంది భక్తులతో కలిసి దించి ఆలయంలో భద్రంగా ఏర్పాటు చేస్తారు. ఆలయ ఛైర్మన్ సామాన్ నరసింహారెడ్డి, ఈవో రవీంద్ర రాజాలు అమ్మవారికి పూజలు నిర్వహించి ఈ సిరిమాను కిందికి దించి యథాప్రకారం స్థానంలో ఉంచారు.కార్యక్రమానికి కమిటీ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ముమ్మరంగా వాహనాల తనిఖీ

చిన్నమండెం.మార్చి01 ప్రభాతవార్త

మండలంలోని కేశాపురం గ్రామం చెక్‌పోస్ట్ వద్ద రాయచోటి మదనపల్లి జాతీయ రహదారిపై బుదవారం ఎస్ఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా వాహనాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన దారి తీసే పరికరాలు మరియు డబ్బు అలాంటి వస్తువులు ఉంటాయని పోలీస్‌లు తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగంగమ్మ సన్నిదిలో ఇరిగేషన్ ఎస్ఈ, ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధులు

సంబేపల్లి.మార్చి01 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన సంబేపల్లి శ్రీదేవరాయినల్ల గంగమ్మ తల్లిని ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమూర్తి ఐసిఐసిఐ ఫౌండేషన్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ శిరీష, అన్నమయ్య జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజేశ్వరిలు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు గావించారు. ఆలయ అర్చకులు వెంకటశేషయ్య వారి చేత కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. సర్పంచ్ అంచల రామచంద్ర, ఆలయకమిటి సభ్యులు గడికోట చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఎంపి వీరశంకర్‌లు వారిని దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు.

రాజంపేటలో గోవుల సంరక్షణకు శ్రీకారం

గోవులను గోశాలకు తరలించేందుకు ఏర్పాట్లు

రాజంపేట అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటి పరిధిలో ఎలాంటి సంరక్షణ లేకుండా ఉంటున్న గోవులను మున్సిపల్ అధికారులు, మండల గోసంరక్షణ సమితి సభ్యులు సంరక్షించేందుకు చర్యలు చేపట్టారు. గోవులన్నింటిని పట్టణంలోని మన్నూరు పంచాయతిరాజ్ కార్యాలయం వద్ద ఉన్న స్మశాన వాటికలోకి తరలించారు. అక్కడ గోవులకు పశుగ్రాసం, నీళ్లు ఏర్పాటు చేశారు. గోవుల యజమానులు వచ్చి తీసుకెళ్లాలని లేనట్లయితే తిరుపతి గోశాలకు తరలిస్తామని గోసంరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్, గోసంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్యానికి కృషి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 1 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో పంచాయతి పనులకు తోట శివసాయి చేస్తున్న కృషి అభినందనీయమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణంలోని పాతబజారులో డ్రైనేజి పనులను ఎమ్మెల్యే కొరముట్ల, ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు రైల్వేకోడూరు పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా పట్టణంలో పనులకు ఒకవైపు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంచాయతి పారిశుద్ధ్యానికి ఉపసర్పంచ్ తోట శివసాయిలు రెండు కన్నులుగా పనిచేస్తున్నారని ఆయన అభినందించారు. అదేవిధంగా రైల్వేకోడూరు ప్రాంతంలో తాగునీటి వసతులు, సిసి రోడ్లు, పారిశుద్ధ్యం పట్ల ఎంతో అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. పంచాయతి పనుల్లో ఉపసర్పంచ్ సాయి నిర్విరామంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో ఎన్నో అవాంతరాలు, అవినీతిపరులు చోటు చేసుకొనే సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం స్వచ్ఛందంగా ప్రజల కోరిక మేరకు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు ముందుకు సాగిపోతున్నాయని అన్నారు. ఇటీవల పట్టణంలోని ఉంగరాలనగర్‌లోను, శ్రీరామ్‌నగర్‌లోను, న్యూక్రిష్టానగర్‌లోను వర్షాలు పడిన సందర్భంలో ప్రజలు నీటి మురుగు కాలువల ద్వారా ఎన్నో అవస్థలు పడేవారని, ప్రస్తుతం ఇచ్చిన ఎన్నికల హామీలను విజయవంతంగా పూర్తిచేసి ప్రజల మన్ననలను ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. త్వరలో కొత్తకోడూరు నందు సిమెంటురోడ్డును ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేయబోతున్నామని అన్నారు. నీటి పన్నులు, ఇంటి పన్నులు వసూలు చేయడంలో రైల్వేకోడూరు గ్రామ పంచాయతి రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని, ఎంపి ఆదేశాల మేరకు మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు ధ్వజారెడ్డి, తోట సాయి ముఖ్యులుగా పని చేస్తున్నారని ఆయన వారిని కొనియాడారు. గతంలో పాతబజారు నందు వర్షం వస్తే పడరాని కష్టాలు పడేవారని, పూర్తిస్థాయిలో రోడ్డు మధ్యలో వర్షపునీరు నిండిపోయి పాదచారులకు పలురకాల ఇక్కట్లకు గురయ్యేవారని అన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రాజు, రమణారెడ్డి, రాజారెడ్డి, గునిశెట్టి రమేష్, గునిశెట్టి సాయి, మల్లెంకొండు నవీన్, ఇఒ రామసుబ్బారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, ఆర్యవైశ్యులు కలువ మురళి, మేడా వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చెయ్యేరు వరద బాధితునికి జనసేననేత మలిశెట్టి రూ.95 వేలు ఆర్థికసాయం

రాజంపేట అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

యేడాది క్రితం చెయ్యేరు ఎర్తడ్యామ్ కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన బాధితుడు శివారెడ్డికి జనసేన రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మలిశెట్టి వెంకటరమణ 95 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు శివారెడ్డికి జనసేన నేతలు రామచంద్రాపురం గ్రామానికి వెళ్లి ఇంటి నిర్మాణం కోసం 75 వేలు నగదును అందజేశారు. ఇప్పటికే బాధిత కుటుంబానికి పోషణ కోసం రూ.20వేలు అందించినట్లు పేర్కొన్నారు. సహాయం చేసేందుకు ఎంతమందిని కోరినా స్పందించలేదని, జనసేన నేత మలిశెట్టి వెంకట రమణ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించి సాయం అందించినందుకు శివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుల కత్తి నుబ్బరాయుడు, భాస్కర్ పంతులు, వెంకటయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు,సుబ్బయ్య పాల్గొన్నారు.

మండలంలో ఇ-కేవైసీ వివరాలు

- ఎంఏవో చంద్రమోహన్ రెడ్డి

బద్వేలు రూరల్, మార్చి 01 ప్రభాతవార్త :

బద్వేలు మండలంలో 1449 మంది రైతులు 2003 ఎకరాలలో పంట నమోదు చేసుకున్నారని, వీరిలో 1485 మంది రైతులు 1989 ఎకరాలలో ఇ-కేవైసీ చేయించుకున్నారని, మిగిలిన రైతులు ఇ-కేవైసీ చేయించుకుంటే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను రైతులు పొందుతారని, లేనిపక్షంలో పథకాలు కోల్పోయే అవకాశం ఉందని, తప్పనిసరిగా రైతులు ఇ-కేవైసీ చేయించుకోవాలని ఎంఏవో చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, విఏఏ పవన్, విహెచ్ఏ సంగీతతో పాటు, రైతులు పాల్గొన్నారు.

మూగజీవుల పట్ల వారిప్రేమ.. కొలవలేనిది

ప్రత్యేక భోజనం, కర్బూజాలు వానరాలకు వడ్డింపు

నీటితొట్టెల ఏర్పాటు... నీటిని నింపడం

చిట్వేలి, మార్చి 1 ప్రభాతవార్త

సమాజంలో ప్రతి మనిషికి ఒక్కోరకమైన ఆలోచన ఉంటుంది. కొందరికి సంపాదించిన దానిలో దానధర్మాలు చేయడం, మరికొందరికి దేవాలయాలకు, అనాథలకు దానం చేయడం లాంటి గొప్ప గొప్ప ఆలోచనలనే వారిని సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దుతాయి. ఈ కోవలోనే చిట్వేలి గ్రామ యువకులు కొందరు తమకు ఉన్నంతలో మూగజీవులైన వానరుల కోసం ప్రత్యేకంగా కూరగాయలతో వంట చేయించి, కర్బూజాకాయలు, పప్పులు, ట్యాంకులతో నీరు తొట్టెలకు నింపడం లాంటి పనులు ఒకసారి రెండు సార్లు కాదు.. కనీసం నెలలో రెండు, మూడు సార్లు అదేపనిగా సహామిత్రులతోనూ, కుటుంబ సభ్యులతోను కలిసి వానరులకు ఆకలిని తీర్చుతున్నాడు ఓ యువకుడు. తానే మెకానిక్ మధుబాబు. తనకు ఎన్ని పనులు ఉన్నా మానవత బాధ్యుడు మునిరావు, కామిశెట్టి సుమన్, నరసింహులు తదితరులతో కలిసి వానరాలకు తృప్తికరమైన భోజనాన్ని అందించారు. వారందరూ మాట్లాడుతూ ఇన్ని రకాల రుచులను తింటున్న మనుషుల జిహ్వకు ఇంకా ఏదో కావాలంటూ ఆలోచిస్తాం అలాంటిది దారిపొడవునా ఎవరైనా ఏదైనా ఇస్తే తప్ప ఆకలి తీరని మూగజీవులకు వివిధ కూరగాయలతో స్వయంగా వండిన వంటను ప్లేట్లలో వడ్డించడం, కర్బూజా లాంటి రుచికరమైన కాయలను వాటికి ఇవ్వడం అవి తినడంలో చూపే ఆతృత, మా వైపు చూసి కృతజ్ఞత తెలిపినట్లు వాటి ముఖభావంలో సంతోషం వ్యక్తపరచడం అవి చూసిన మేము పొందిన ఆనందం చాలా విలువైనదని అన్నారు. మనకు ఎంత ఉన్నది గొప్పకాదని, ఇలాంటి పనులు చేయడంలో పొందే తృప్తి ఎంతో శక్తినిస్తుందని వారు అన్నారు. మధుబాబు మాట్లాడుతూ మా ఇంటిల్లిపాదితో కలిసి మంగళవారం సాయంత్రం రాపూర్ ఘాట్ వెళ్లేమార్గంలో అనేక వానరాల ఆకలిని తీర్చామని అనందాన్ని వ్యక్తపరిచారు. రాబోవు రోజుల్లో ఎండలు తీవ్రత అధికంగా ఉంటాయని మూగజీవులపై ప్రేమ దయ కలిగిన మరికొంతమంది యువత ముందుకు వచ్చి నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం, నీటిని నింపడం, వాటి ఆకలి తీర్చేందుకు ప్రయత్నం చేయాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

మంగంపేట గ్రామాల తరలింపులో జాప్యం తగదు

- బెరైటీస్ ఆధారిత ప్రజా సంక్షేమ సంఘం

ఓబులవారిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో ఉన్న కాపుపల్లె, దళితవాడలో 3 గ్రామాలకు సంబంధించి తరలింపులో ఏపీఎండీసీ అధికారులు జాప్యం ఎందుకని ఏపీఎండీసీ మరియు ఎంబీపీ అధికారులకు బెరైటీస్ ఆధారిత ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి, తదితరులు బుధవారం ఏపీఎండీసీ కార్యాలయం ఎదుట ఇన్‌ఛార్జి సీపీవో బెనర్జీకి వినతిపత్రం అందజేశారు. అన్ని విధాలా మా గ్రామాలను ఆదుకొని మాకు రావాల్సిన పరిహారం అందించి గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు కోరారు. ఇళ్లకు, భూములకు రావాల్సిన పరిహారం త్వరగా అందించి అధికారులు ఎటువంటి నిర్లక్ష్యంగా చేయకుండా గ్రామాల తరలింపులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యానాదిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

- మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి

బద్వేలు అర్బన్, మార్చి 01 ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేయించి క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. బుధవారం సిద్దవటం రోడ్‌లోని శివసాయి ఈవెంట్స్ కార్యాలయాన్ని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి శుభకార్యానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరం అని, గతంలో ఈవెంట్స్ కావాలంటే నెల్లూరు, కడప, తిరుపతి లాంటి నగరాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండేదని, ప్రస్తుతం యువత, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఈవెంట్స్ ద్వారా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని వారు అన్నారు. అనంతరం శివ సాయి ఈవెంట్స్ సాయి మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంగా చెన్నకృష్ణా రెడ్డి, కరస్పాండెంట్ బొమ్ము కృష్ణారెడ్డి, రాజారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి వంద టన్నులు యూరియా మంజూరు

దువ్వూరు, మార్చి 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ ఎరువుల దుకాణాలకు రైతు భరోసా కేంద్రాలకు బుధవారం వంద టన్నుల యూరియా కేటాయింపులు జరిగినట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు ఎక్కువగా కొర్ర, నూగు, మినుము, వేరుశనగ పంటలు సాగు చేశారని వారికి గత రెండు రోజులుగా యూరియా లభించకపోవడంతో తమ దృష్టికి తేవడంతో జిల్లా వ్యవసాయాధికారులతో చర్చించి వంద టన్నుల యూరియా వచ్చేలా చేశామన్నారు. బుధవారం మండలానికి సుమారు 70 టన్నుల యూరియా వివిధ అంగళ్లకు చేరిందని ఇంకా 30 టన్నులు యూరియా 2 రోజుల్లో వస్తుందన్నారు. రైతులు తమ అవసరాల నిమిత్తం ప్రభుత్వం ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌బీకేల్లో కూడా యూరియా అందుబాటులో ఉందన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలు ఉపాధి పొందాలి

వేంపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :

కుట్టు శిక్షణతో మహిళలు ఉపాధి పొందాలని జడ్పీటీసీ సభ్యుడు వికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డిలు అన్నారు. బుధవారం వేంపల్లె గరుగువీధిలోని గంగా రూరల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదువుకుని ఇంటిలో ఉన్న బాలికలు కూడా కుట్టు శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగా రూరల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు శివక్రిష్ణ, సొసైటి కన్వీనరు గంగయ్య, కుట్టు శిక్షణ టీచరు నాగమణి, మాజీ జడ్పీటీసీ షబ్బీర్, ఎంపీటీసీలు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, హసానయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనరు జయరాం, పద్మరాజ్‌కుమార్, భారతి, మైనింగ్‌డైరెక్టరు సల్మా పాల్గొన్నారు.

రైతులకు ఇ-కేవైసీ తప్పనిసరి

బద్వేలు రూరల్, మార్చి 01 ప్రభాతవార్త :

మండల పరిధిలోని రైతులకు ఇ-క్రాప్ ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని, ఎందుకంటే రైతులకు అన్ని గుర్తింపు రాయితీలు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకుంటేనే వర్తిస్తాయని మండల పరిధిలోని పంగావాండ్లపల్లె గ్రామంలో ఎంఏవో ఎస్ఐఆర్ ఆధ్వర్యంలో రైతులకు ఇ-కేవైసీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ పురుగులు, తెగుళ్ళ ఉధృతి ఎక్కువ కాకుండా సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఉన్న గ్రామ వ్యవసాయ అధికారులతో కలిసి మందులను పిచికారి చేయాలని, అప్పుడే పుర